ఒకే ఒక్కడు.. 29 కేసులు.. 3 హత్యలు

- చిన్నప్పటి నుంచి దొంగతనాలు.. దూరం పెట్టిన కుటుంబం
- బస్టాండ్ ప్రాంతాల్లో ఉంటూ నేరాలు..
- అల్వాల్ వృద్ధ దంపతుల హత్యకేసులో నిందితుడు అరెస్ట్
- వివరాలను వెల్లడించిన మేడ్చల్ జోన్ డీసీపీ కోటిరెడ్డి

పేట్ బషీరాబాద్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వివరాలను వెల్లడిస్తున్న మేడ్చల్ జోన్ డీసీపీ కోటిరెడ్డి

కుత్బుల్లాపూర్, మే 7: ఒకే ఒక్కడు.. 29 కేసుల్లో ప్రధాన నిందితుడు. మూడు మర్డర్లు, మరికొన్ని హత్యాయత్నాలు, ఇంకెన్నో దొంగతనాలు.. ఇలా చేసుకుంటూ పోవడమే ఓ వృత్తిగా ఎంచుకున్నాడు. చిన్నప్పటి నుంచి నేరాలకు పాల్పడుతుండడంతో కుటుంబం కూడా దూరం చేసింది. జైలు జీవితం అనంతరం బస్టాండ్ ప్రాంతాల్లో ఉంటూ .. రాత్రి సమయంలో దొంగతనాలు, హత్యలకు పాల్పడుతుంటాడు. ఈ ఘరానా దొంగ ఇటీవలే ఆల్వాల్ పోలీస్ స్టేషన్ పరిధిలో వృద్ధ దంపతులు హత్యకు గురైన ఘటనలో పోలీసులకు చిక్కి జైలుకు వెళ్లాడు. ఆ వివరాలను బుధవారం పేట్ బషీరాబాద్‌లోని కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డీసీపీ కోటిరెడ్డి వివరాలు వెల్లడించాడు. అల్వాల్ పోలీస్ స్టేషన్ పరిధి, సూర్యనగర్ ప్రాంతానికి చెందిన అల్లి కనకయ్య (70), అల్లి రాజమ్మ (65)లు ఓ రేకుల ఇంట్లో కిరాయికి ఉంటూ వాచ్‌మన్, కూలీ పనులు చేసుకుంటూ జీవిస్తున్నారు. ఈ నెల 4న అర్ధరాత్రి వారు నిద్రిస్తున్న రేకుల ఇంట్లోకి అనిల్ చొరబడి వారిని కర్రతో కొట్టి చంపి.. వృద్ధురాలు మెడలోని బంగారు పుస్తెలు, వెండి పట్టా గొలుసులు, నగదుతో పాటు రెండు సెల్ ఫోన్లను దొంగిలించి పరారయ్యాడు. మృతుల కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు రంగంలోకి దిగి దర్యాప్తు చేపట్టి..అల్వాల్ మచ్చ బొల్లారం, కృష్ణా నగర్ కాలనీకి చెందిన చింతకింది అనిల్ (37)ను అదుపులోకి తీసుకుని విచారించగా నేరం ఒప్పుకున్నాడు. నిందితుడిని అరెస్ట్ రిమాండ్‌కు తరలించారు. ఈ సమావేశంలో మేడ్చల్ జోన్ అడిషనల్ డీసీపీ పురుషోత్తం, పేట్ బషీరాబాద్ ఏసీపీ రాములు, అల్వాల్ సీఐ రాహుల్ దేవ్, డీఐ తిమ్మప్ప, సీసీఎస్ మేడ్చల్ సీఐ దాలినాయుడు, ఎస్ఓటీ సీఐ శ్యాంసుందర్ రెడ్డితో పాటు ఎస్ఐలు, సిబ్బంది ఉన్నారు

నిందితుడి నేర చరిత్ర..

నిందితుడు చింతకింది అనిల్.. బొల్లారం ఏరియాలోనే ఉంటూ..2003 బాల్య వయస్సు నుంచి దొంగతనాలకు అలవాటు పడి జువైనల్ హోమ్‌కు కూడా వెళ్లి వచ్చాడు. ఇతనిపై దాదాపు 29 కేసుల వరకు ఉన్నాయి. 2013లో ఒక మహిళపై లైంగికదాడికి పాల్పడి.. హత్య చేసిన కేసులో అల్వాల్ పోలీస్ స్టేషన్ నుంచి చర్లపల్లి జైలుకు వెళ్లి వచ్చాడు. 2016లో బొల్లారం పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక పదహారేళ్ల బాలికపై లైంగికదాడికి పాల్పడి జైలుకు వెళ్లాడు. ఆ కేసులో అతనికి లైఫ్ పడగా.. 2025 ఏప్రిల్ 26న హైకోర్టు ఉత్తర్వుల మేరకు జైలు నుంచి రిలీజ్ అయ్యాడు. ఈ నెల 4న సూర్యనగర్ కాలనీలో వృద్ధ దంపతులను హత్యచేసి తిరిగి జైలుకు వెళ్లాడు.

వర్క్ ఫ్రం హోమ్ పేరుతో టోకరా..

బంజారాహిల్స్, మే 7: వర్క్ ఫ్రం హోమ్ పేరుతో సైబర్ నేరగాళ్లు.. ఓ యువకుడికి 34,360లను టోకరా వేశారు. ఈ ఘటన ఫిలింనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. ఫిలింనగర్ వినాయకనగర్ బస్తీలో నివాసం ఉంటున్న అనిల్ అనే యువకుడికి ఇన్‌స్టాగ్రామ్‌లో వర్క్ ఫ్రం హోమ్ ద్వారా నెలకు రూ.25 నుంచి రూ.30వేల వరకు సంపాదించుకోవచ్చు అంటూ ప్రకటన కనిపించింది. దీంతో ఆ ప్రకటన లింక్ ఓపెన్ చేయగా పెన్సిల్స్ ప్యాక్ చేసి పంపిస్తే ఆన్‌లైన్ ద్వారా అమ్మగావచ్చే లాభాల్లో వాటా ఇస్తుంటామని నమ్మబలికారు. పెద్ద ఎత్తున వ్యాపారం ఉంటుందని.. ముందుగా జీఎస్టీ పేరుతో రూ.34,360 పంపాలని కోరారు. దీంతో అతడి మాటలు నమ్మిన అనిల్ డబ్బులు పంపారు. అయితే డబ్బులు పంపిన కొంతసేపటికే ఫోన్ స్విచ్ ఆఫ్ చేయడంతో మోసపోయినట్లు గుర్తించిన బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

PUBLIC NOTICE

My clients are intending to purchase all that Open Plots bearing Nos.70 Northern Part & 71, in Survey Nos. 33/2 & 33/3, admeasuring 450 Sq. yards situated at Chengicherla Village, Boduppal Municipality, Medipally Mandal, Medchal-Malkajgiri District, Under SRO Narapally, bounded by: North: Plot No. 72, South: Plot 70 Southern Part, East: Plot No.53 & 54, West: 25 feet wide Road from Jitta Madhusudan Reddy S/o Late Sri Ramachandra Reddy the owner of the property having purchased under registered sale deed bearing Document No.11870 of 2018, 1908 of 2022, 4559 of 2019, 1907 of 2022 and 1634 of 2024.

My client is getting the Sale deed registered within a short period of time. If any person or persons have got any claim, right, title or interest in the aforesaid property, they may contact the undersigned, within TEN (10) days from the date of the publication between 7.00 pm to 10.00 p.m along with all original documents of title on which they intend to rely. Failing which my clients shall get executed Sale Deed in their favour and no claims shall be entertained.

R.A. ACHUTHANAND
Advocate
H.No.1-1-651/7/1, Gandhi Nagar.
HYDERABAD 500 080 Tel: 27613027

ఎస్‌సీఆర్ మాక్ డ్రిల్

హైదరాబాద్, మే 7 (నమస్తే తెలంగాణ) : పౌర రక్షణ కార్యక్రమంలో భాగంగా కేంద్రం ఆదేశాలతో బుధవారం దక్షిణ మధ్య రైల్వే జోన్ ఆధ్వర్యంలో మాక్ డ్రిల్ నిర్వహించారు. జోన్ ఆధ్వర్యంలో కాచిగూడ, రాయచూర్, ఔరంగాబాద్ రైల్వే స్టేషన్ల వద్ద ఈ డ్రిల్ నిర్వహించినట్లు రైల్వే అధికారులు తెలిపారు. క్లిష్టమైన పరిస్థితుల్లో అత్యవసరమైన ప్రతిస్పందన యంత్రాంగాలను, అంతర్గతంగా బలోపేతం చేయడమే లక్ష్యంగా.. యుద్ధం చొరవలో భాగంగా ఈ డ్రిల్ చేపట్టామని వారు పేర్కొన్నారు. ఎస్‌సీఆర్ సివిల్ డిఫెన్స్ కంట్రోలర్ ఉదయనాథ్ కోట్లా నేతృత్వంలో.. ప్రజా రక్షణ వాలంటీర్లు, బోధకులు, సంబంధిత సిబ్బందితో కలిసి దీనిని నిర్వహించినట్లు వారు తెలిపారు.

PUBLIC NOTICE

The general public is hereby informed that my client M/s. MAS Industries Private Limited is intended to purchase all that the **Plot No.15, (PTI No. GDN06Z0078), total admeasuring Ac.1-00Guntas, equivalent to 4840 Sq.Yards or 4046.86 Sq.Mtrs, situated in Sy.No.150, situated at Qutbullapur Village and Mandal, Medchal-Malkajgiri District, Telangana State, bounded by: North : Road, South : Plot No.3, East: Plot No.14, West: Plot No.16**

From its owner **M/s. HYDERABAD ENTERPRISES, a Partnership Firm.** If any person or persons have got any right, title or interest in the aforesaid property, may contact the undersigned with all relevant material papers within **FIFTEEN DAYS** from the date of publication of this notice, if no claims and objections are received within the stipulated time, it is deemed that there are no claims and no claims will be entertained thereafter and my client will proceed further and complete the sale transaction.

J. SRINIVASA RAO, Advocate
Flat No.123, 1st Floor, Vasavi's Indraprasta,
Street No.1, Czech Colony, Sanathanagar, Hyderabad - 500018
Cell No.97045 44255, srinivasaraojakka72@gmail.com

ఎయిర్ గన్‌తో హల్‌చల్.. నిందితుడు అరెస్ట్

రూ.3.40 లక్షలు, 8 తులాల బంగారం, బైక్ స్వాధీనం

వెంగళరావునగర్, మే 7 : ఎస్‌ఆర్ నగర్‌లో ఎయిర్ గన్‌తో హల్‌చల్ చేసిన నిందితుడిని ఎస్‌ఆర్‌నగర్ పోలీసులు బుధవారం అరెస్ట్ చేశారు. ఇతని వద్ద నుంచి ఎయిర్ గన్‌తో పాటు రూ.3.40 లక్షల నగదు, 8 తులాల బంగారం, బైక్‌ను స్వాధీనం చేసుకుని రిమాండ్‌కు తరలించారు. ఇన్‌స్పెక్టర్ శ్రీనాథ రెడ్డి వివరాల ప్రకారం.. ఏపీ విశాఖపట్నంకు చెందిన అంతర్రాష్ట్ర దొంగ తిప్పరాజు రామకృష్ణ నెలన్నర క్రితం విశాఖ మధురానగర్ ద్వారకలో ఓ ఇంట్లో చోరీ చేసి ఆ బంగారాన్ని బంజారాహిల్స్ రోడ్ నంబర్– 12లో నివాసం ఉంటున్న సోదరి భాగ్యమ్మ, అల్లుడు అశోక్‌కు ఇచ్చాడు. ఈ బంగారాన్ని విక్రయించిన అశోక్.. ఎస్‌ఆర్‌నగర్‌లో ఉంటున్న ప్రియురాలితో జల్సా చేసేందుకు వస్తున్నాడు. ఈస్ట్ శ్రీనివాసనగర్‌లో వాహనాలు తనిఖీ చేస్తున్న పోలీసులు.. ద్విచక్ర వాహనం పై వచ్చిన అశోక్‌ను ఆపి వివరాలు అడిగారు. సొంతనలేని సమాధానం చెప్పడంతో పాటు ఎయిర్‌గన్ తీసి హల్‌చల్ చేశాడు. దీంతో అతడిని అదుపులోకి తీసుకుని.. అతని వద్ద ఉన్న బ్యాగును తనిఖీ చేశారు. ఇందులో రూ.3.40 లక్షల నగదు, 8 తులాల బంగారం లభించింది. అనంతరం పోలీసులు విచారించగా ఇందుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. కేసు నమోదు చేసిన పోలీసులు నిందితుడిని రిమాండ్‌కు తరలించారు.

నేటి నుంచి 14 వరకు డ్రగ్స్ స్పెషల్ డ్రైవ్

సిటీబ్యూరో, మే 7 (నమస్తే తెలంగాణ): యువత,ప్రజలకు ప్రాణాంతంగా మారిన గంజాయి, డ్రగ్స్‌ను పూర్తిస్థాయిలో అరికట్టడంలో భాగంగా ఈనెల 8నుంచి 14వరకు మత్తు పదార్థాలపై స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు ప్రొహిబిషన్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ షానవాజ్ ఖాసిం వెల్లడించారు. బుధవారం నాంపల్లిలోని ఆబ్కారీ భవన్‌లో ఎస్‌టీఎఫ్ బృందాలతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. నేటి నుంచి ఈనెల 14 వరకు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించనున్న స్పెషల్ డ్రైవ్‌లో ఎస్‌టీఎఫ్ బృందాలతో పాటు ఎన్‌ఫోర్స్‌మెంట్, డీటీఎఫ్, ఎక్సైజ్ యంత్రాంగం పాల్గొనాలన్నారు.

4.15 కిలోల గంజాయి పట్టివేత

నగరంలోని పలు చోట్ల ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఎస్‌టీఎఫ్, ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో నలుగురు నిందితులు శీలాబాయి, చోటులాల్ సింగ్, శివరాం, మహేందర్‌లను అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి 4.15కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు.

లిఫ్ట్ కింద పడి వృద్ధురాలు మృతి

జీడిమెట్ల, మే 7 : ప్రమాదవశాత్తు లిఫ్ట్ కిందపడి ఓ వృద్ధురాలు మృతి చెందింది. ఈ సంఘటన జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం.. గోదావరిఖనికి చెందిన ఒద్యాల రాజేశ్వరి (69) మూడు రోజుల క్రితం మోడీ బిల్డర్స్ సిల్వర్ స్ప్రింగ్స్ అపార్ట్‌మెంట్‌లోని బీ2 కాంప్లెక్స్ లో నివాసం ఉంటున్న కూతురు ఇంటికి వచ్చింది. అయితే బుధవారం సాయంత్రం ప్రమాదవశాత్తు లిఫ్ట్ కింద పడి మృతి చెందింది. సమాచారం అందుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

లంచం తీసుకుంటూ పట్టుబడిన విద్యుత్ ఏఈ

ట్రాన్స్‌ఫార్మర్ లైన్‌చేంజ్ కోసం రూ.50 వేలు డిమాండ్ .

రూ.10 వేలు తీసుకుంటుండగా రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్న ఏసీబీ

లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు పట్టుబడిన ప్రగతినగర్ ఏఈ జ్ఞానేశ్వర్

దుండిగల్, మే 7: కాంట్రాక్టర్ వద్ద లంచంతీసుకుంటూ ప్రగతినగర్ విద్యుత్ సబ్‌స్టేషన్ ఏఈ జ్ఞానేశ్వర్ ఏసీబీ అధికారులకు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డాడు. నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రగతినగర్(ఎలీఫ్) సబ్‌స్టేషన్‌లో అసిస్టెంట్ ఇంజినీర్ (ఆపరేషన్)గా పనిచేస్తున్న జ్ఞానేశ్వర్.. తన పరిధిలోని మిథిలానగర్‌లో ఓ బిల్డింగ్ ముందు ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ కేవీ లైన్ మార్చేందుకు నెల రోజుల క్రితం కాంట్రాక్టర్ నుంచి రూ.50 వేలు లంచం డిమాండ్ చేయగా రూ.30వేలకు బేరం కుదిరింది. ఆ తర్వాత రూ.15 వేలు తీసుకునేందుకు ఒప్పుకున్న జ్ఞానేశ్వర్ బుధవారం మధ్యాహ్నం తన కార్యాలయంలోనే రూ.10వేలు లంచం తీసుకుంటుండగా పక్కా సమాచారంతో అప్పటికే మాటువేసి ఉన్న ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. దాడుల్లో రంగారెడ్డి రేంజ్ ఏసీబీ డీఎస్పీ ఆనంద్ ఆధ్వర్యంలో 4 గంటలపాటు సోదాలు నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ ఆనంద్ మాట్లాడుతూ.. ప్రగతినగర్‌లోని ఏఈ కార్యాలయం, నగరంలో ఆర్‌టీసీ క్రాస్‌రోడ్డులోని ఏఈ ఇంట్లోనూ తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కాగా కార్యాలయం సమీపంలోని కారులోను తనిఖీలు నిర్వహించడం గమనార్హం.

నాన్ డ్యూటీ పెయిడ్ మద్యం విక్రయాలు.. ఇద్దరు అరెస్ట్

స్వాధీనం మద్యం బాటిళ్లు, నిందితులతో ఆబ్కారీ ఎస్‌టీఎఫ్ పోలీసులు

సిటీబ్యూరో, మే 7 (నమస్తే తెలంగాణ): ఢిల్లీ కేంద్రంగా పాతకార్ల ముసుగులో నాన్‌డ్యూటీ పెయిడ్ మద్యాన్ని అక్రమంగా నగరానికి తరలించి విక్రయిస్తున్న ముఠాను ఆబ్కారీ ఎస్‌టీఎఫ్ పోలీసులు అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి రూ.4లక్షల విలువ చేసే ఢిల్లీకి చెందిన 108మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. ఎస్‌టీఎఫ్ సీఐ నాగరాజు కథనం ప్రకారం...నాగర్ కర్నూల్ ప్రాంతానికి చెందిన రవీందర్ కత్రావత్ ఢిల్లీతో పాటు ఇతర రాష్ట్రాల్లో పాత కార్లను కొనుగోలు చేసి, నగరంలో విక్రయిస్తాడు. ఈ పాతకార్ల వ్యాపారం ముసుగులో ఢిల్లీలో తక్కువ ధరకు లభించే మద్యాన్ని కొనుగోలు చేసి, పాత కార్ల వెనకాల డిక్కీలో పెట్టి నగరానికి తరలిస్తాడు. ఈ మద్యాన్ని స్నేహితుడైన కర్మన్‌ఘాట్‌కు చెందిన నాగిరెడ్డి నగరంలోని పరిచయస్తులకు అధిక ధరలకు విక్రయిస్తూ .. వచ్చిన లాభాలు ఇద్దరూ పంచుకుంటారు. ఈ మేరకు సమాచారం అందుకున్న పోలీసులు బుధవారం నాగిరెడ్డి నివాసంపై దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో రూ.4లక్షల విలువచేసే ఢిల్లీకి చెందిన 105 మద్యం బాటిళ్లను సీజ్ చేశారు. పట్టుబడిన మద్యం సీసాల్లో 24 రెడ్‌లేబుల్, 36 శివాజీ రీగల్, 31 సిగ్నేచర్, 4 రాయల్ గ్రీన్, 4 రాయల్ ఛాలెంజ్ బాటిళ్లు ఉన్నట్లు అధికారులు వెల్లడించారు. ఈ మేరకు నిందితులిద్దరిని అరెస్టు చేసి, రిమాండ్‌కు తరలించారు. నాన్‌డ్యూటీ పెయిడ్ మద్యం బాటిళ్లను పట్టుకున్న సిబ్బందిని ఈ సందర్భంగా ఆబ్కారీ ఈడీ షానవాజ్ ఖాసిం అభినందించారు.

రోహింగ్యాలను దేశం నుంచి పంపేయాలి

బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ డిమాండ్

హైదరాబాద్, మే 7 (నమస్తే తెలంగాణ): దేశంతోపాటు హైదరాబాద్‌లో ఉన్న రోహింగ్యాలు, పాకిస్తాన్, బంగ్లాదేశీయులను వెంటనే దేశం నుంచి పంపేయాలని బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం ఆయన ఓ వీడియో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత్ చేట్టిన 'ఆపరేషన్ సిందూర్'ను ఆయన స్వాగతించారు. దాదాపు 15 వేల నుంచి 20 వేల మంది రోహింగ్యాలు హైదరాబాద్ పార్లమెంట్ పరిధిలో తలదాచుకున్నారని ఆయన ఆరోపించారు. వీరందరికీ ఆధార్, ఓటర్ కార్డులు ఉన్నాయని, వీటిని గుర్తించడంతోపాటు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. వెంటనే వారిని తిరిగి వారివారి దేశాలకు పంపాలని సీఎం రేవంత్ రెడ్డిని కోరారు.

ఓల్డ్ బోయిన్‌పల్లిలో మహీంద్రా షోరూమ్ ప్రారంభం

సిటీ బ్యూరో, మే 7 (నమస్తే తెలంగాణ): ప్రముఖ కార్ డీలర్ అయిన వీవీసీ మోటార్స్ ఓల్డ్ బోయిన్‌పల్లిలో నూతన మహీంద్రా షోరూమ్‌ను ప్రారంభించింది. అదేవిధంగా ఎల్‌బీనగర్‌లోని జిల్లెలగూడలో అతిపెద్ద సర్వీస్ సెంటర్‌ను ప్రారంభించినట్లు వీవీసీ మోటార్స్ ఎండీ వీవీ రాజేంద్రప్రసాద్, సీఈవో వీరేన్ చౌదరి వెల్లడించారు. ఇప్పటికే వీవీసీ మోటార్స్‌కు చెందిన సర్వీస్ సెంటర్లు కొత్తగూడ, హైటెక్ సిటీ, ఈసీఐఎల్, కూకట్‌పల్లిలో ఉన్నాయని జిల్లెలగూడలో మరో సెంటర్ ప్రారంభించడం సంతోషంగా ఉందని తెలిపారు. షోరూమ్‌లు ఘట్‌కేసర్, నాచారం, ఈసీఐఎల్, ఎల్‌బీనగర్, మలక్‌పేట, హిమాయత్ నగర్, సనత్‌నగర్, కొంపల్లి, బాచుపల్లిలో ఉన్నాయని చెప్పారు.

వైద్యసేవలు అందించి.. స్వదేశానికి తరలించి..

మహిళను బంగ్లాదేశ్‌కు పంపించిన వైద్యబృందం

ఎర్రగడ్డ, మే 7: బంగ్లాదేశ్ నుంచి అక్రమ రవాణాకు గురై నగరానికి చేరుకున్న ఓ 24 ఏళ్ల మహిళ... మానసిక సమస్యలతో బాధ పడుతుండగా ఎర్రగడ్డ ప్రభుత్వ మానసిక చికిత్సాలయ వైద్యబృందం వైద్య చికిత్సలు అందచేసి.. కోలుకున్న తర్వాత స్వదేశానికి పంపించింది. దవాఖాన సూపరింటెండెంట్ డాక్టర్ అనిత తెలిపిన వివరాల ప్రకారం.. అక్రమ రవాణాకు గురై.. ఆ తర్వాత మానసిక సమస్యలతో నగరంలో తిరుగుతున్న 24 ఏండ్ల మహిళను కూకట్‌పల్లి పోలీసులు గుర్తించారు. మెజిస్ట్రేట్ ఆదేశాల మేరకు ఆమెను 2023 జూన్‌లో మానసిక వైద్యశాలలో చేర్పించారు. వైద్యులు చికిత్స అందించడంతో ఆమె పూర్తిగా కోలుకున్నది. ఆ తర్వాత వైద్యశాల ప్రాంగణంలోని సయోధ్య పునరావాస కేంద్రంలో ఆశ్రయం కల్పించారు. బంగ్లాదేశ్ నుంచి అక్రమ రవాణాకు గురైందని గుర్తించిన సయోధ్య ప్రతినిధులు.. బాధితురాలి వివరాలను చెన్నైలోని బంగ్లాదేశ్ హై కమిషన్‌కు అందజేసి సంప్రదించారు. ఫారినర్స్ రీజినల్ రిజిస్ట్రేషన్ ఆఫీస్‌లో కూడా వివరాలు ఇచ్చి సలహాలు తీసుకున్నారు. ఎట్టకేలకు బాధితురాలిని బుధవారం హౌరా రైల్వేస్టేషన్ నుంచి బంగ్లాదేశ్‌కు పంపించేందుకు సరిహద్దుకు తరలించారు.

స్నేహితుల మధ్య ఘర్షణ.. బాలుడికి కత్తిపోట్లు

బండ్లగూడ, మే 7 : స్నేహితుల మధ్య జరిగిన గొడవలో ఓ యువకుడు.. బాలుడిపై కత్తితో దాడి చేశాడు. ఈ ఘటన రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఉప్పరపల్లికి చెందిన నవీన్, ఎర్రబండకు చెందిన మనీశ్(బాలుడు)లు స్నేహితులు. మంగళవారం రాత్రి ఇద్దరి మధ్య ఘర్షణ జరగడంతో నవీన్ అనే యువకుడు మనీశ్‌పై కత్తితో దాడి చేసి పారిపోయాడు. స్థానికులు గమనించి అతడిని స్థానిక ఆసుపత్రికి తరలించారు. సమాచారం అందుకున్న పోలీసులు వివరాలను సేకరించారు. బాధితుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదుచేసి.. నిందితుడిని అరెస్ట్ చేశారు.

ఐకేఎస్‌తో పతంజలి విశ్వవిద్యాలయం ఒప్పందం

సిటీబ్యూరో, మే 7 (నమస్తే తెలంగాణ): భారత ప్రభుత్వ విద్యామంత్రిత్వ శాఖలోని ఇండియన్ నాలెడ్జ్ సిస్టమ్ (ఐకేఎస్)తో పతంజలి విశ్వవిద్యాలయం, పతంజలి రీసెర్చ్ ఫౌండేషన్ పరస్పర సహకారానికి సంబంధించిన ఒప్పందం చేసుకుంది. భారత ప్రాచీన జ్ఞాన సంపదను రక్షించడంలో భాగంగా ఈ ఎంఓయూ చేసుకున్నట్లు పతంజలి విశ్వవిద్యాలయం వైస్‌చాన్సలర్ ఆచార్య బాలకృష్ణ తెలిపారు. ఐకేఎస్ డివిజన్ ప్రొఫెసర్ అశోక్ సాహస్రబుద్ధేతో కలిసి ఒప్పందంపై సంతకాలు చేశారు. ఈ కార్యక్రమంలో పతంజలి విశ్వవిద్యాలయం ఇతర ఉన్నతాధికారులు, న్యాక్ కార్యనిర్వాహక కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

క్రికెట్ బెట్టింగ్.. ఇద్దరు అరెస్ట్

జగద్గిరిగుట్ట, మే 7: క్రికెట్ బెట్టింగ్‌కు పాల్పడుతున్న ఇద్దరిని జగద్గిరిగుట్ట పోలీసులు అరెస్ట్ చేశారు. సీఐ నరసింహ తెలిపిన వివరాల ప్రకారం... ఆంధ్రప్రదేశ్, ఏలూరు దత్తాశ్రమం కాలనీకి చెందిన నరసింహారాజు(45) ఆక్వా కల్చర్ వ్యాపారి. అదే ప్రాంతానికి చెందిన నాగేశ్వరరావు (40) బైక్ షోరూం ఉద్యోగి. వారిద్దరు స్నేహితులు..గాజులరామారం డివిజన్, మహదేవపురంలో ఓ ఇంటిని అద్దెకు తీసుకున్నారు. ఐపీఎల్ ప్రారంభమైన నేపథ్యంలో క్రికెట్ బెట్టింగ్‌కు పాల్పడుతున్నారు. కంప్యూటర్లు, ల్యాప్‌టాప్‌ల సాయంతో పలువురిని సంప్రదిస్తూ లావాదేవీలు జరుపుతున్నారు. సమాచారం అందుకున్న మాదాపూర్ ఎస్‌ఓటీ పోలీసులు బుధవారం వారు ఉంటున్న ఇంటిపై దాడి చేశారు. నిందితులను అదుపులోకి తీసుకొని.. వారి వద్ద నుంచి కంప్యూటర్లు, ల్యాప్‌టాప్‌లు, ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. వారికిచెందిన నాలుగు అకౌంట్లలో రూ 3.6లక్షలను సీజ్ చేశారు. నిందితుడైన నాగేశ్వరరావు 2019లో బెట్టింగ్‌కు పాల్పడగా విజయవాడ పోలీసులు కేసు నమోదు చేశారు. ఇతను గతంలో పోలీస్ శాఖలో హోంగార్డుగా పనిచేసి మానేశాడు. ఈ మేరకు కేసు నమోదు చేసి నిందితులను రిమాండ్‌కు తరలించారు.

చంచల్‌గూడ జైలుకు గాలి జనార్ధన్‌రెడ్డి

సైదాబాద్, మే 7: ఓబుళాపురం మైనింగ్ కేసులో ప్రధాన నిందితుడు గాలి జనార్ధన్‌రెడ్డితో పాటు మరో ముగ్గురికి నాంపల్లి సీబీఐ కోర్టు దోషులుగా నిర్ధారించి శిక్ష ఖరారు చేసింది. దీంతో మంగళవారం రాత్రి చంచల్‌గూడ జైలుకు ప్రధాన నిందితుడు గాలి జనార్దన్‌రెడ్డితోపాటు బీవీ శ్రీనివాసరెడ్డి, మెుఫజ్ అలీ ఖాన్, వీడీ రాజగోపాల్‌రెడ్డిలను జైలుకు తరలించారు. జైలు శిక్ష ఖరారు కావడంతో వారందరూ సాధారణ ఖైదీలుగా ఉన్నారని, వారి ఖైదీ నంబర్లను, వారికి కల్పిస్తున్న సౌకర్యాల గురించి చెప్పడానికి జైలు అధికారులు నిరాకరించారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

దుండిగల్, మే 7: ఓ ద్విచక్ర వాహనం.. తమ ముందు వెళ్తున్న గుర్తుతెలియని వాహనాన్ని ఢీ కొట్టిన ఘటనలో యువకుడు మృతి చెందగా, మరో ఇద్దరు గాయపడ్డారు. ఈ సంఘటన దుండిగల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ... కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, నిజాంపేటలోని ఎస్సీ కాలనీకి చెందిన కొమ్మాట రఘు (23) దుండిగల్ మున్సిపాలిటీ పరిధి, గాగిల్లాపూర్‌లోని ప్రైవేట్ పరిశ్రమలో పనిచేస్తున్నాడు. బుధవారం ఉదయం అతను.. తన పల్సర్ బైక్‌పై మరో ఇద్దరిని కూర్చోబెట్టుకొని గండిమైసమ్మ చౌరస్తా మీదుగా గాగిల్లాపూర్ వెళ్తున్నాడు . ఈ క్రమంలో గండిమైసమ్మలోని కేకే ఎంటర్‌ప్రైజెస్, పిస్తా హౌస్ సమీపంలోకి వెళ్లగానే ముందు వెళ్తున్న గుర్తుతెలియని వాహనాన్ని వెనకనుంచి బలంగా ఢీ కొట్టారు. ఈ ప్రమాదంలో వాహనం నడుపుతున్న రఘు అక్కడికక్కడే మృతి చెందగా వెనకాల కూర్చున్న మరో ఇద్దరికి గాయాలయ్యాయి. మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని..పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని మేడ్చల్ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. కేసు దర్యాప్తులో ఉంది.

ట్యాంకర్ ఢీకొని ఐటీ ఉద్యోగి ..

మాదాపూర్, మే 7: రోడ్డు ప్రమాదంలో ఐటీ ఉద్యోగి మృతి చెందాడు. ఈ సంఘటన బుధవారం మాదాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్నది. ఇన్‌స్పెక్టర్ కృష్ణమోహన్ వివరాల ప్రకారం.. వరంగల్ జిల్లా, పునిగిల్ల గ్రామానికి చెందిన పవన్ (29) హైదరాబాద్‌లోని మల్లంపేటకు వచ్చి అక్క, బావతో కలిసి ఓ ఐటీ కంపెనీలో ఉద్యోగం చేస్తున్నాడు. ఈ నెల 6న సాయంత్రం 5 గంటలకు స్నేహితుడిని కలువడానికి ఇంట్లో నుంచి బయటకు వెళ్లాడు. బుధవారం తెల్లవారుజామున 2 గంటల సమయంలో ద్విచక్ర వాహనంపై పర్వత్‌నగర్ నుంచి మాదాపూర్‌లోని అండర్ పాస్‌వైపు వెళ్తుండగా బిర్యానీ టైమ్స్ రెస్టారెంట్ వైపు ద్విచక్ర వాహనాన్ని తిప్పాడు. అదే సమయంలో వేగంగా వచ్చిన ప్రైవేట్ వాటర్ ట్యాంకర్ బైక్‌ను ఢీకొనడంతో.. పవన్ ట్యాంకర్ వెనక టైర్ల కిందపడి అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న పోలీసులు మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం మార్చురీకి తరలించారు. మృతుడి భావ కిషన్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

పవన్ (ఫైల్)

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

GOLD FINANCE

★మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739. NT-325317

OLD AGE HOME

★వృద్ధులు, NRI's, లగ్జరీ రూమ్స్, లిఫ్ట్ @ మేడిపల్లి. దీర్ఘకాలిక మంచాన ఉన్న వారికి 24/7 మెడికల్. ఉప్పల్ & చీర్యాల్ 'X' రోడ్, మీన్స్ హోమ్స్. భోజనం, వసతి. 7981467036, 9391039990, 6281125552. NT-336465

HOUSE FOR SALE

★రూ. 47,00,000/-లకే ఇండిపెండెంట్ హౌస్ HMDA, RERA, విజయవాడ హైవే & సాగర్ హైవే, ఇబ్రహీంపట్నం ఫ్యూచర్ సిటీ, బ్యాంక్ లోన్. Ph: 6303493745. NT-325253

PLOT FOR SALE

★అతి వేగంగా అభివృద్ధి చెందుతున్న వరంగల్ హైవే AIIMS హాస్పిటల్, బీబీ నగర్ రైల్వేస్టేషన్‌కు అతి సమీపంలో HMDA Approved మరియు Farm Plots కలవు. Ph: 9885877877. NT-336360

★యాదాద్రి దగ్గరలో DTCP & RERA Approved విల్లా ప్లాట్లలో నెలకు 12,000/- రూపాయల EMI కట్టి, 50 నెలల్లో ప్లాట్‌ను మీ సొంతం చేసుకోండి... Ph: 6304274859. NT-325315

★100 Sq.yards 1,95,000 Near Siddipet 97K Registration. 120 Sq.yards 6 Lakhs Near Airport Shadnagar, 2BHK 47 Lakhs, 1 Acre 1 CR 50 Lakhs. 8978181683. NT-330891

★Vijayawada Highway Facing Venture just 22 Km form LB Nagar & Rachakonda Fort City Venture just 35 Km from LB Nagar @ Rs. 8,955/- per Sq.Yd. Call for Details: 9553147826. NT-336365

LAND FOR SALE

★4.5, 3.5, 1 మరియు 0.5 ఎకరాల వ్యవసాయ భూమి (బోర్‌వెల్ కలదు). షాబాద్ (మం), రంగారెడ్డి (డిస్ట్రిక్ట్) నందు అమ్మకానికి కలదు (క్లియర్ టైటిల్). Ph: 9014202792. NT-336494

LEASE / SALE

★New Godown 1800 Sft. with 2 Floor Metal Fabrication with Racks for Sale @ as is where is / Lease @ Gajularamaram. 9000240480 / 7207888295. NT-336482

WANTED

★HMDA & DTCP & అపార్ట్‌మెంట్స్ & ఓపెన్ ప్లాట్స్ సేల్స్ చేయుటకు అనుభవం కలిగిన SMMS/AGMS/DGMS/GMS కావలెను. 7981217883. NT-325306

★అర్జెంటుగా స్త్రీ/పురుషులు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. మంచి జీతం కలదు @ L.B.నగర్ & ECIL. సంప్రదించండి: 8639570385, 9392663777, 9246663777. NT-325308

★Hyd. మెగా జాబ్ మేళా డైరెక్ట్ కంపెనీ 159 మంది వివిధ ఉద్యోగాలకై స్పాట్ సెలక్షన్. Q: 7 to PG, జీతం: 15K to 25K, వసతి. Ph: 9849225991 / 8919197360. NT-325321

★Wanted Dental Assistant @ Dr. Teeth Dental Clinic,Kompally. 9000751142. NT-342914

★A Reputed Real Estate Company Requires Female Receptionist with Digital Experience, Marketing Executives work at Madhapur. Good Salary + Incentives & Commission. Ph: 9666639222. NT-343015

పేరు మార్పు

★నా పేరు దీపిక, తండ్రి: ధర్మేందర్ కుమార్ జెతాని, నివాసం: ఇం.నెం. 21/5, CTO కాలనీ, మోహన్ నగర్, కొత్తపేట, ఉప్పల్ (మం), మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, తెలంగాణ. అన్ని ప్రయోజనాల కోసం నా పేరును "దీపికా జెతాని"గా మార్చుకుంటున్నాను. NT-Jella

★నా పేరు ధర్మేందర్ కుమార్ జెతాని, నివాసం: ఇం.నెం. 21/5, CTO కాలనీ, మోహన్ నగర్, కొత్తపేట, ఉప్పల్ (మం), మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, తెలంగాణ. అన్ని ప్రయోజనాల కోసం నా పేరును "ధర్మేంద్ర జెతాని"గా మార్చుకుంటున్నాను. NT-Jella

★నా పేరు నూతన్ బద్లాని, నివాసం: 9A, R.P.S.C. కాలనీ, గలీ నెం. 3, అమర్‌దీప్ కాలనీ దగ్గర, వైశాలీ నగర్, భినయ్ జిల్లా, అజ్మీర్, రాజస్థాన్-305 001. అన్ని ప్రయోజనాల కోసం నా పేరును "నూతన్ జెతాని"గా మార్చుకుంటున్నాను. NT-343016

CHANGE OF NAME

★I, NIDHITIWARI K, W/o. Abhishek Trivedi, R/o. 18-7-455/110, Patel Nagar, Huppuguda, Hyderabad-500 053, have Changed My Name to NIDHI TRIVEDI for all purposes. NT-5068

★I, TARUN SHEKHAWATH, W/o. Sriramsingh, R/o. H.No. 8-4-17/2/238WP, Sai Ram Nagar, Lane 3, Karmanghat, Hyderabad-500 079, have Changed My Name from TARUN SHEKHAWATH, W/o. Sriramsingh to TARUN SHEKHAWATH, W/o. Sri Ram Singh Shekhawath. NT-342912

★I, MAHESHWARI RANGA, D/o. Mallesha (Old Name), R/o. H.No. 3-98/1, Marripally, Hayathnagar, Ranga Reddy District-501 505, TG. I have Changed My name as PALLE MAHESHWARI, W/o. Palle Govardhan Goud. Hereafter My Name is known as PALLE MAHESHWARI, W/o. Palle Govardhan Goud (New Name). NT-343017

★I, BHAVARAJU SSSSRC GOPALA MURTHY, S/o. Srinivasu, R/o. 04-060/B1/904, Flat No. B1-904, Elegance Apartments, Mettakanigudem, Gajularamaram (P), Medchal-Malkajgiri Dist., T.G, have Changed My Name as BHAVARAJU GOPALA MURTHY for all future purposes. NT-343013

LOST

★I, KALLU GIRIJA, W/o. Kallu Sishupal Reddy, H.No. 17-1-391/3/556, Singareni Colony, Saidabad, Hyderabad-500 059, have misplaced My Original Sale Deed Document bearing No. 851/1995, SRO Champapet, while cleaning My House. If anyone found, please Contact: 9885809917. NT-343014

★I, V.RADHA, W/o. V.Anjaneyulu, R/o. H.No. 17-1-383/N/80/A/55, Nagarjuna Colony, Brundavan Colony, Opp: Minerva Garden, Champapet, Hyd., have Lost Link Document No. 1099/2009, Dt: 25-07-2009, 1615/2007, Dt: 03-09-2007, 2230/2006, Dt: 08-11-2006. Anybody found, Contact: 7675846344. NT-343018

★I, BATHARAJU UMESH, S/o. Late B.Narasaiah, R/o. H.No. 3-48, Swarnagiri Colony, Chowdharyguda Gramapanchayat, Village Korremula under Pocharam Municipality, Gatkesar Mandal, Medchal-Malkajgiri District. I have Lost My Plot Original Document No. 22641/2006 & 55/2008 SRO Narapally, while travelling Gatkesar to Uppal. If found, pls. Call: 9849411705. NT-330732

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...

4 లైన్లకు రూ.400/- (5% GST అదనం) | ప్రతి అదనపు లైనుకు రూ.75/-

పూర్తి వివరాలకు: 'నమస్తే తెలంగాణ' ప్రధాన కార్యాలయం, #8-2-603, 1/7, 8 & 9, Krishnapuram, Rd. No.10, Banjara Hills, Hyderabad-34. Cell: 9848077857

దిల్‌సుఖ్‌నగర్ : 9182777805
మల్కాజ్‌గిరి, E.C.I.L : 9182777125
ఉప్పల్, తార్నాక : 9182777209
L.B.నగర్, వనస్థలిపురం : 9182777808
అమీర్‌పేట్, మెహిదీపట్నం : 9182777126
B.N.రెడ్డి నగర్, సంతోష్‌నగర్ : 9182777204
కూకట్‌పల్లి, బాలానగర్ : 9182777205